# ఆ పెళ్లికూతురెవరు?

ప్రసాద్ గొంతుక వినగానే ముగ్గురు బాలికలు పరుగెత్తారు. కాంతం అక్కయ్యలకంటె ముందుగా ప్రసాద్‌ని కలుసుకోవాలని, పూలమొక్కలను తప్పించుకుంటూ, తోటలోంచి బయలుదేరింది. ఆ తొందరలో పాపం ముందుకు పడిపోయింది. 'ఏం దెబ్బ తగిలిందా?' అంటూ ప్రసాద్ కాంతాన్ని లేవదీశాడు. మీరు 'నాపక్క నున్నంటే నా కెప్పుడూ దెబ్బలు తగలవు' అన్నది కాంతం.

కాంతాన్ని ఒక్క ముద్దు పెట్టుకొని, తన దగ్గరగా కూర్చో బెట్టుకొని అడిగాడు 'మీ అక్కలు కూడా వస్తారా మనతో షికారుకి?' ఇంతలో లలిత, కమల వచ్చి, 'ఓ తప్పనిసరిగా వస్తాం' అన్నారు. 'మావయ్యతో షికారుకెళ్దామా?' అని కాంతం, లక్ష్మిని అడిగింది. 'సరే' అన్నదామె.

ప్రసాద్ వెంట అక్కచెల్లెళ్లు వస్తున్న దృశ్యాన్ని, కిటికీలోంచి చూశాడు అచ్యుతరావు. 'మాచావూ దారిపొడుగునా అతన్ని విడువకుండా, అతనిచుట్టూ తిరుగుతూ, గెంతుతూ సంతోషంగా యెలా వెళ్తున్నారో?' అన్నాడు లక్ష్మితో. వాళ్లు ఎవరికివారు, విడిపోవలసి వచ్చినప్పుడు వారి హృదయాలు ఎలాఉంటాయో?' అన్నాడు.

"వారు విడిపోవటం గురించి ఇప్పుడే ఆలోచిస్తున్నారే మండీ?" అని ప్రశ్నించింది భర్తని క్రిగంట చూస్తూ లక్ష్మి.

"ఇప్పుడేయేమిటి? మన అమ్మాయిల్ని ఎంతకాలం మనింటో దాచుకగలం? అందుకే నన్ను తెలివితక్కువ దద్దమ్మ అన్నావిది ఇందుకే. ఆమాత్రం ఆలోచించకుండానే అమ్మాయిల్ని ప్రసాద్‌తో పంపిస్తున్నావా? షికారుకి?"

"మీరు కొంటెగా మాట్లాడకండి. వాళ్ల స్వభావం మీకు తెలియదు. వాళ్లని మనం ఎంతైనా నమ్మొచ్చు. అజన్మాంతం బ్రహ్మచారిణులుగా ఉండమంటే, ఉండగలరు, తెలుసా?"

"సరేలే! ప్రసాద్‌తో వాళ్లు స్నేహంగా తిరిగినంతకాలం పెళ్లి చేసుకోరు."

"ఐతే ప్రసాద్ ముగ్గుర్నీ పెళ్లి చేసికొంటాడంటారా?" "బాగుంది. అలాగని గాదు నే ననేది. పెద్దమ్మాయి లలితని ప్రసాద్‌కిచ్చి పెళ్లి చేద్దాం. తరువాత తక్కిన ఇద్దరిని గురించి ఆలోచిద్దాం."

ఐతే, అటుల్నుండి రాగానే, లలితని అడుగుదాం"

భోజనానంతరం మీ చిన్నాన్న రమ్మంటున్నాడనీ, లక్ష్మి, లలితని పిలిచింది. లలిత వచ్చింది. 'లలితా! మీ పిన్నీ, నేనూ, మీ వివాహం గురించి ఆలోచిస్తున్నాం. మీ ముగ్గురూ ప్రసాద్‌తో సరదాగా తిరుగుతున్నారు. మీలో ఎవరో ఒకరాతన్ని పెళ్లి చేసికొంటా రనుకుంటాను. నీ ఉద్దేశం యేంటి' అని అడిగాడు అచ్యుతరావు. 'నిజమే చిన్నాన్నా! మీ ఇష్టం యెలా ఉంటే అలాగే చెయ్యండి. ఐతే, కమలనీ, కాంతాన్నీ పిల్చుకొస్తానని వెళ్లింది. అచ్యుతరావు మరల లలితనిపిల్చి, ఇలాగా అన్నాడు. "అమ్మాయి! నీవు అందరికంటే అపెద్దదానివికదా? నీ అభిప్రాయం చెప్పు." తరువాత వాళ్లని అడగొచ్చు.

"మీరు చెప్పింది, యేది కాదన్నాను చిన్నాన్నా? మీరు ఎవర్ని పెళ్లి చేసుకోమని చెప్తారో అతన్నే నేను పెళ్లి చేసికొంటా. మాలో ఎవరో, ఒకరం ప్రసాద్‌ని పెళ్లి చేసికొంటాం. వారి అభిప్రాయాల్ని నే నెలా చెప్పేది? మీ బుద్ధికి ఎలా తోస్తే, అలా చేయండి."

"బాగా చెప్పావమ్మా!" అన్నాడు అచ్యుతరావు "సరే రేపు మాట్లాడుదాం, అందరంకలసి, నీవు యీలోపున, మీ చెల్లెండ్రతో ఆలోచించు" అని చెప్పాడు అచ్యుతరావు.

లలితరాగానే, కమల, కాంతం, వచ్చి అడిగారు. 'ఏం తప్పుచేశావు. చిన్నాన్న నిన్ను పిలిపించారు' అని. 'ఏం తప్పులేదు. తప్పు అంతా రైటయిందనే,' అన్నది లలిత.

"ఏదో విషయం చెబుదూ," అన్నది కాంతం.

"మమ్మల్ని అనుమానంతో చంపకు," అన్నది కమల.

"సంతోష వార్త! మరేమీలేదు; ప్రసాద్, పెళ్లి చేసుకోబోతున్నాడు," అన్నది లలిత.

"ఎవర్ని, ఎవర్ని? ఎవరా అదృష్టవంతురాలు?" అన్నది కాంతం.

"మనం ఇక అతనితో ఆడుకోకూడదా?" అన్నది కమల దీనంగా, లలితవైపు చూస్తూ.

"అప్పుడూ మనల్ని ఆడించడానికి తీసికెళ్తాడా?"

"నేను చెప్పేవరకు, ఓ నిమిషం ఆగండి. కమల! కాంతం! ప్రసాద్ పెళ్లి చేసుకోబోతున్నాడు. అయినా మనల్ని, షికారుకి తీసుకువెళ్తుంటాడు. సరేనా?" అన్నది లలిత.

"సరే అంతాబాగానే ఉంది. అతను ఎవర్ని చేసికొన్నా బాధలేదు. మనతో ఉంటాడంటున్నావుగా. కాని ఆ పెళ్లికూతురెవరో చెప్పవూ?" అనడిగింది కాంతం.

"మన ముగ్గురిలో ఎవరో ఒకరు," అన్నది లలిత.

'మనలో ఒకరమా? ఎంత చిత్రంగా ఉంది,' అని సంతోషంతో లలిత చేతులు పట్టుకగెంతింది, కాంతం. మరలా, ఓ నిమిషం నిశ్శబ్దంగా ఊరుకొని తలవంచుకొని, మరల చూచి అడిగింది అక్కయ్యని, "మనలో ఎవరిని?" అని.

"అదే ఇప్పుడు మనం ఆలోచించవలసిన ప్రశ్న. నీ ఉద్దేశం యేమిటి?" అన్నది లలిత.

చర్చ ప్రారంభించారు. ప్రతి ఒక్కరిని, తక్కిన యిద్దరూ కలిసి, నీవే అర్హురాలవని చెప్పడం మొదలు పెట్టారు. నిన్నే ప్రసాద్ ప్రేమిస్తున్నాడంటే, నిన్నేనని, ఒకరొకరు అనడం ప్రారంభించారు. "ఈ విషయం మనలో తేలదు. చిన్నాన్నా, పిన్నీ ఉన్నారుగా, వాళ్ళే తేలుస్తారు" అన్నది లలిత.

"ఆ...హా...!... ప్రసాద్ ఇష్టం. మనలో ఎవరు నచ్చితే వాళ్ళనే చేసుకొంటాడేం," అన్నది కమల.

"ఓహో నీవు మాకంటే అందంగా ఉన్నావుకదూ. హాయిగా పాడగలవుకూడా, ప్రసాద్ నిన్నే చేసి కొంటాడులే," అన్నది కాంతం.

"నీకేం గాబరా పడవక్కర్లేదులే. ప్రసాద్ నిన్నే చేసుకొంటాడు. [illegible]

పాలమరశెట్టి సాంబమూర్తి

# * వనితలకు విజ్ఞప్తి *

**ముగ్గుల పోటీ!**
**బహుమతి రూ. 20/-**

★

**వ్యాసాల పోటీ!**
**బహుమతి రూ. 20/-**

## * సంక్రాంతికి మరొక ఆకర్షణ *

ముగ్గుల పండగ సంక్రాంతి వస్తోంది. ఆనాడు తెలుగుదేశంలో తెల్లవారేసరికల్లా ఇంటింటి ముంగిటా ముత్యాల ముగ్గులు, ముగ్గుల మధ్య బంతిపువ్వులు తురిమిన గొబ్బిళ్లు ప్రత్యక్షమవుతాయి. తెలుగు పడుచులకు ముగ్గులు పెట్టటం ఉగ్గుతో పెట్టిన విద్య.

ఈసారి ఆంధ్ర వారపత్రిక సంక్రాంతి ప్రత్యేక సంచికలో వనితలకు ముగ్గుల పోటీ నిర్వహింపదలిచాము. అన్నిటికంటే ఉత్తమమైన ముగ్గుచిత్రానికి రూ. 20/- బహూకరిస్తాము. స్త్రీలు మాత్రమే ఈ పోటీలో పాల్గొనాలి.

శుభ్రమైన దళసరి డ్రాయింగు కాగితం (10 × 8 అంగుళాలు) మీద, తుడుపులు గిడుపులు లేకుండా నీటుగా చిత్రించాలి. ఆ బొమ్మను బ్లాకు చేయడానికి వీలుగా ఇండియన్ ఇంక్‌తో మాత్రమే వేసిపంపాలి. ముగ్గుల బొమ్మలు మా కార్యాలయానికి డిసెంబరు 26 వ తేదీలోగానే చేరాలి.

ముగ్గు ఎలా వేయాలో చిన్న వివరణ కూడా వ్రాసి పంపితే అది చూచి నేర్చుకోదలచిన వారికి సహాయకారిగా ఉంటుంది. అవసరమైతే ఆ వివరణలో కూడా చిన్నసైజు బొమ్మలు వేయవచ్చు.

* * *

*సంక్రాంతి ముగ్గుల పండగే కాదు; ముస్తాబుల పండగ కూడాను. ఆడవారికి అలంకరణ ప్రియత్వం సహజం. పాతకాలపు అలంకరణ పద్ధతులుపోయి, కొత్తకొత్త ఫేషన్లు వస్తున్నాయి

"స్త్రీలు: అలంకరణ; పాత కొత్తల పరిశీలన" అనే విషయంపై రాబోయే సంక్రాంతి సంచికలో వ్యాసాల పోటీ నిర్వహిస్తున్నాము. ఈ పోటీలో కూడా స్త్రీలు మాత్రమే పాల్గొనాలి. విషయాన్ని సమగ్రంగా చర్చిస్తూ, వారపత్రికలో రెండు పేజీలకు తగ్గకుండా మూడు పేజీలకు మించకుండా వ్యాసం వ్రాయాలి. వ్యాసాలకు కూడా డిసెంబరు 26 వ తేదియే గడువు.

**ఉత్తమ వ్యాసానికి రూ 20/- బహూకరిస్తాము. పోటీలో తుది నిర్ణయం సంపాదకులదే.**

రచయిత్రులు మా సంకల్పం జయప్రదం కావడానికి తోడ్పడతారని మా నమ్మిక.

## ★ ఆ పెళ్లికూతు రెవరు? ★

లేనపుడు ఎన్నిసార్లు ముద్దుపెటుకోలేదు నిన్ను? తెలియనట్టుమాట్లాడతావు!" అన్నది కాంతంతో లలిత.

"అతడు తప్పనిసరిగా పెద్దక్కయ్యనే పెళ్లి చేసుకొంటాడు. ఎందుకా! నీవు మా కంటే, పెద్దదానివి, తెలివైన దానివి. పాడవైన దానివి. అన్నిట్లోనూ పెద్దదానివే. ఏం నువ్వేం బాధపడక్కరలేదులే", అన్నది కాంతం.

"ఎందుకు మనలో మనకీ కొట్లాట? మనలో పెద్దవాడు చిన్నాన్నున్నాడు. అతనిమీదే ఈ భారం వేస్తే బాగుండదా?" అన్నది లలిత

"చాలా బాగుంది." అన్నది కమల. 'ఇదిచాల ఉత్తమమైన అభిప్రాయం. ఊరక నే వేళాకోలానికలా అన్నాం అన్నది కాంతం. "కాగా మనలో నీవే కదూ పెద్దదానివి? అందుచేత, తప్పని సరిగా ప్రసాద్ నిన్నే వరిస్తాడు కాకపోతే పిన్ని ఉన్నదిగదూ! మొదట పెద్దదానికి పెళ్లవాలని చెప్పేందుకు?"

"సరే కాంతం. నే నతన్ని పెళ్ళిచేసుకోనని ఒట్టు పెట్టుకుంటున్నాను. ఇక మీ ఇద్దరూ కలసి ఆలోచించుకోండి మీ విషయం," అన్నది లలిత నిస్పృహతో.

"అక్కా! అక్కా!" అని కాంతం, తన సందిటను లలితను పట్టుకొని, "నేను నీకు అపచారం చేశాను. నీ మనస్సును బాధపెట్టాను. నీ వింతిగా కలత జెందుతావనుకోలేదు. దయ ఉంచి నన్ను క్షమించు. నేను నీ చెల్లెల్ని గానూ?" అని బిగ్గరగా విలపనం ప్రారంభించింది.

"నీవేం తప్పు చెయ్యలేదు. నే నేం బాధపడటం కూడా లేదు, కాంతం. నిజంగా నేను బాధపడడంలేదు," అన్నది లలిత, కాంతన్ని ఆప్యాయంగా కౌగలించుకొని. "ఏదో విధంగా మనం, ఓ నిర్ణయానికి రావాలి. ఏం కమల? మనలో ఎవరం అతన్ని పెళ్ళిచేసికొన్నా, తక్కిన ఇద్దరం అతణ్ణి సోదరుడిలా ప్రేమిస్తాం. అలా కాక, మనలో మనం కొట్లాడుకుంటే, ఏ అదృష్టవంతురాలో అతడిని కాజేస్తుంది అప్పుడు మన పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంటుంది. ఏం?" అన్నది లలిత.

"అప్పుడు చాలా భయంకరంగా ఉంటుంది," అన్నది కమల "చిన్నాన్న యేంచెప్తే అది వింటానని ప్రమాణం చేస్తాను. అక్కయ్య చెప్పిన సలహా చాల బాగుంది," అన్నది కాంతం.

## 2

మరునాడు అందరూ కలిశారు. 'ఏం మీలో మీరు ఆలోచించుకున్నారా?' అన్నాడు అచ్యుతరావు.

"అక్కయ్య సలహానే మేం పాటిస్తున్నాం. తుది నిర్ణయం మీరు చెప్పినట్లే," అన్నది కాంతం

"నేను గాదుగా ప్రసాద్‌ని పెళ్ళిచేసుకునేది," అన్నాడు అచ్యుతరావు భార్యవైపు చూస్తూ చిరునవ్వుతో. "నాకంటే నీకే అతనిగురించి ఎక్కువగా తెలుసును. నీ అభిప్రాయం చెబితే, సూత్రప్రాయంగా, నా అనుమతి తెలియజేస్తాను, యేం? లేకపోతే ప్రసాద్‌ని మనతో చర్చకు పిలుద్దామా?" అన్నాడు అచ్యుతరావు లక్ష్మితో.

"నాకు భయం వేస్తోంది. అతనొస్తే మేం మాట్లాడలేం," అన్నది కమల.

"కమల, కాంతం, పెళ్ళిళ్ళకు ఇంకా, కావలసినంత టైముంది వాళ్ళ కిప్పుడేం తొందు మించిపోయింది? ముందు లలితకు వివాహం చేయకూడదూ?" అన్నది లక్ష్మి.

"నేనూ అదే అనుకుంటున్నాను. ముందుగా చెప్పలేదూ కమలా?" అని ప్రశ్నించింది, కాంతం.

"నేను పెద్దదాన్నన్న కారణంతో, మీకు అన్యాయం జరుగుతుంటే, సహించను. మీ అర్హతలను కాదనడానికి నాకేం హక్కుంది?" అన్నది లలిత.

"మాశావా తిగాదా! భలే! మంచి ఆలోచన తట్టిందివాకు" అన్నాడు అచ్యుతరావు; భార్యతో.

"అవును మీ ఆలోచన నాకు తెలుసును. ముగ్గుర్ని ప్రసాద్‌కిచ్చి పెళ్ళిచేద్దాం అని," అన్నది లక్ష్మి.

"అవును నీలాంటి పెంకిపిల్లలైతే అలాగే మరి అంగుకే నిన్ను తెలివితక్కువదద్దమ్మా! అన్నాను అమ్మాయిలు! విన్నారా! మీలో ఎవర్నీ బాధపెట్టదల్చుకోలేదు నేనూ బాధపడను లాటరీ వేద్దాం, ఎవరికి అదృష్టం ఉంటే వారే ప్రసాద్‌ని పెళ్లి చేసుకొంటారు," అన్నాడు అచ్యుతరావు.

"మంచి ఆలోచనే. దాని కెవ్వరూ కాదనరు," అన్నది కమల.

మరునాడుదయం చిన్న వెండిపెట్టె తెచ్చాడు అచ్యుతరావు ఎవరిపేరు వారు వ్రాసి తెమ్మన్నాడు, ఆ ముగురమ్మాయిల్నీ ఎవరిపేరు వారు వ్రాశారు. లలితను పెట్టె తెమ్మని అచ్యుతరావు చెప్పాడు. లలిత పెట్టె తీసుకవచ్చింది. మూడు పేర్లూ జాగ్రత్తగా చదివి చూచి, మడతపెట్టి ఆ వెండిపెట్టెలో పెట్టాడూ అచ్యుతరావు ఆ మూడు కాగితాల్లో, యేకాగితాన్ని ప్రసాద్ కళ్లు మూసుకొని తీస్తాడో, ఆ పేరు గల అమ్మాయిని అతడు వివాహం చేసుకోవాలని నిర్ణయించారు. కాని ప్రసాద్ ఊళ్ళోకి వెళ్ళి రాలేదు సరే భోజనా లైనతరువాత తీయిద్దాం. ఇంతలో అతడూ వస్తాడని భోజనాలకి లేచారు.

భోజనానంతరం అంతా వచ్చారు. మళ్లీ పెట్టె తెచ్చారు. టేబిలుపై పెట్టె ఉన్నది. ఎత్తయిన కుర్చీలో ప్రసాద్ కూర్చున్నాడు. ఎదురుగా మూడు కుర్చీలు, ప్రక్కల రెండు కుర్చీలూ వేశారు ప్రక్క కుర్చీలో, లక్ష్మి, అచ్యుతరావులు కూర్చున్నారు. ఎదురుగా లలిత, కమల కూర్చున్నారు.

"కాంతం ఏదీ?" అన్నది లక్ష్మి. "కాంతం ఎక్కడుంది?" అన్నాడు అచ్యుతరావు "కాంతం ఏదీ" అన్నారు అంతా గొల్లుమని.

పాపం ప్రసాద్ ముఖం వెలవెలపోయింది. లలిత కమల పరుగెత్తుకెళ్లారు, చెల్లెల్ని వెతకడానికి ఇంటివెనక, నూతిదగ్గర, గదులలో, వంటపారాలో, అంతటా చూశారు. కాంతం కనబడలేదు. చివరికి కమల చూసింది. మెయిన్‌హాల్లోనే బీరువా ప్రక్కను ఏడుస్తూ కూర్చుంది కాంతం.


అధైర్య పడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉంటుకొన్న లక్షణములు వ్రాయుమూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్,(Estd 1904)
మలకపేట బిల్డింగ్సు-హైద్రాబాద్-2
(దక్కన్)

స్నిడెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

అతిమూత్ర వ్యాధి
నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIAB-TES) అంటారు ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి క్షువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనస్ ఛారమ్ అనేక సంవత్సరములు పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండేమూత్రంలోచక్కెర తగ్గించి అత్యధిమూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు
ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.
P. O. Box No 587, Calcutta·



## పూవు మీ అదృష్టం చెప్పగలదు


నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, నీ సరియైన చర్య గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టు కార్డు పైన నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీసరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయముకలుగును. నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము. తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభం మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి.గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపుట చేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన ఫోకటా నీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Swami Satyanarain, Raj Jyotishi, (WPA) Phagwara (Pb)



FPY. 24-TEL




పెప్స టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన. విహారకపారములు కలవి, మీరు పెప్సను చప్పరించునపుడు ఈ పారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికీ, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స దగ్గులను అణచివేస్తాయి, గొంతు పుండు బాధను ఉపశమింప జేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయెంజా, బ్రాంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.




**PEPS**

పెప్స గొంతు, రొమ్ము టేబ్లెట్లు మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసుసోల్ ఏజంట్లు: మెసర్సు దాదా & కో., పార్కుటౌన్, మద్రాసు-3.


# ఆ పెళ్లికూతు రెవరు?

"కాంతం! రా! రా! అందరూ నీ కోసం చూస్తున్నారు. ఇదా ఏడవడానికి సమయం? నీవు అదృష్టవంతురాలివి కావని నీకేం తెలుసు? ఏదీ ఒకసారి నవ్వు," అన్నది కమల కాంతం కన్నీళ్లు తుడుస్తూ.

"ఏంలేదు. చెలికి తలనొప్పిగా ఉందట," అన్నది కమల.

"నాకు తెలుసును. తలనొప్పి కాదు. లాటరీనొప్పి, అది," అన్నది లక్ష్మి.

సరే లాటరీ ప్రారంభించడన్నారు. ప్రసాద్ కళ్లకు దట్టంగా గుడ్డతో కట్టారు. ప్రసాద్ వెండిపెట్టెలోనించి ఒక కాగితం తీసి దగ్గరలో కూర్చున్న అచ్యుతరావు కందించాడు. ప్రసాద్ కళ్లకుకట్టిన గుడ్డ విప్పారు. ఆ కాగితంలో, "కాంతం" అని ఉంది! అక్కడ కూర్చున్నవాళ్ళంతా ఆ పేరు చదివారు. కాంతం అదృష్టవంతురాలని అంతా ఆశీర్వదించారు.

ఆ కాగితం మళ్ళీ ఆ పెట్టెలోనే ఉంచి, దాచమని అచ్యుతరావు ఆ వెండిపెట్టెను కాంతం చేతికిచ్చాడు. కాంతం భద్రపరచింది.

పెళ్లయిన రెండేళ్ల తరువాత ఒకనాడు తమ పెళ్లి విషయాలనుగూర్చి ముచ్చటిస్తూ, "లాటరీలో నీపేరు తీయడం ఎంత అదృష్టం కాంతం? నేను నీకోసం. నీవు నాకోసం పుట్టాం! ఏం కాంతం? అలా కాకపోతే, దయామయుడైన దేవుడు లాటరీలో నీ పేరెందుకుతీయించాడు చెప్పు?" అన్నాడు ప్రసాద్.

"దేవుడు నిజంగా దయగలవాడే, మనలో ఒకరం అతన్ని తెలివితో ఆకర్షించినంత కాలం" అన్నది కాంతం.

"ఏమిటి నీ అభిప్రాయం కాంతం? దేవుడిదయకు మన ప్రాబల్యానికీ ఏమి సంబంధం?" అన్నాడు ప్రసాద్.

"అది మన వెండి పెట్టె నడిగండి అదే చెప్తుంది!"

ఇంటికి రాగానే, వెండిపెట్టెతీసి జాగ్రత్తగా పరిశీలించమని, కాంతం చూపించింది కాగితాల్ని ఒక్కొక్కటిగా తీస్తూ అన్ని కాగితాలమీదా, "కాంతం" అనే ఉన్నది. మూడు కాగితాలూ ఒక్కలాగే ఉన్నాయి!

"ఓహో! దొంగపిల్లా! నీవు జేసిన పన్నాగమా?" అని దగ్గరకు తీసికొని కౌగలించి ముద్దుపెట్టుకున్నాడు ప్రసాద్.

"గెలవవలసిన బహుమానం మీరే ఐనపుడు ఏం పెద్ద ఘనకార్యం చెయ్యక్కర్లేదు", అన్నది కాంతం. ★